మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 3 ఫిబ్రవరి 2024 పేజీలు 8

# పార్టీ మారే ఆలోచన నాకు లేనేలేదు

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నేను పార్టీ మారుతున్నట్లు మీడియా,సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఖండించారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాకు దైవసామానులు కేసీఆర్ అనిఆయనకు చెప్పకుండా నేను ఏ నిర్ణయం తీసుకోను పార్టీ మారే ఆలోచన నాకు లేదని మల్కాజిగిరి పార్లమెంటుకు పోటీ చేయాలను అన్ని పార్టీల వారు అడుగుతున్నారని ఇదంతా మీడియా సృష్టించిన గ్లోబల్ ప్రచారం మాత్రమేనని నేను ఎప్పుడూ ఎక్కడ ఎవరితో పార్టీ మారతానని ఇప్పటివరకు చెప్పలేదన్నారు. నాకున్న డబ్బులతో పేద ప్రజల బాగు కోసం

మిగతా 2లో

### అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మున్సిపాలిటీ

# అభివృద్ధికి కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య గ్యాప్ లేకుండా, అందరూ సమన్వయం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ ను మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. శుక్రవారం కొత్తకోట మునిసిపల్ కార్యాలయం లో బడ్జెట్ సమావేశం జరిగింది. మునిసిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను రూ.9.13 కోట్ల అంచనా బడ్జెట్ ను మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడ్జెట్ సమావేశం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తకోట మున్సిపాలిటీలో నీటి ఎద్దడిని తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ కు సూచించారు. అంతేకాకుండా, ప్రణాళికాబద్ధంగా సకాలంలో శానిటేషన్ సక్రమంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మదనాపురం రోడ్ల విస్తరణకు సంబంధించి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. అధికారులు సకాలంలో టాక్స్ లను సేకరించి ఆదాయం పై దృష్టి పెట్టాలని సూచించారు. అందరు అధికారులు బాధ్యతయుతంగా, ప్రజలకు జవాబుదారీగా ఉండే విధంగా చక్కగా పని చేయాలని ఆదేశించారు. ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ, డిజిటలైజేషన్ విషయంలో సహకరించిన అధికారులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. సిబ్బందిలో కమ్యూనికేషన్ గ్యాప్ ఉండకూడదని.. మున్సిపాలిటీ లో ఉన్న సమస్యలు అన్ని వేగంగా దశల వారీగా పరిష్కరించి అభివృద్ధికి క్రుషి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త కోటలో నీటి సమస్య పరిష్కారం చేసేందుకు ఎంతో శ్రమించి జలాశయం నుంచి నీటి విడుదలకు అనుమతించిన కలెక్టర్

మిగతా 2లో

# జిల్లా ఆసుపత్రులను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట, మేజర్‌న్యూస్:** నారాయణపేటకు మంజూరైన మెడికల్ కళాశాలను ఈ సంవత్సరమే ప్రారంభించేందుకు గాను నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని, అలాగే మండలంలోని అప్పక్ పల్లి వద్ద నిర్మాణంలో ఉన్న కొత్త జిల్లా ఆస్పత్రిని పరిశీలించారు. మెడికల్ కళాశాల ప్రారంభానికి తప్పనిసరిగా 220 పడకలతో జిల్లా ఆసుపత్రిని నిర్వహించాల్సి ఉండటంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి పై అంతస్తు భవనంలోని రెండు వార్డులలో అదనంగా మరో 60 పడకలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ కు కలెక్టర్ సూచించారు. జిల్లా ఆస్పత్రిలోని పలు వార్డుల పై కప్పు పెచ్చులూడి ఉండటంతో వెంటనే వాటి మరమ్మతు పనులను చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పై అంతస్తు భవనంలో 60 పడకలతో కలిపి జిల్లా ఆసుపత్రిలో 120 పడకలు, అలాగే పాత బస్ స్టాండ్ వద్ద గల చిన్న పిల్లల వంద పడకల ఆసుపత్రి కలిపి మొత్తం 220 పడకలు అవుతాయని కలెక్టర్ తెలిపారు. మెడికల్ కళాశాలను ప్రారంభిస్తే కొత్తగా వచ్చే వైద్య నిపుణుల వసతి కోసం కలెక్టరేట్ సమీపంలోని బృందావన్ కాలనీలో గల గొల్ల బాలప్ప కు చెందిన అపార్ట్ మెంట్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్‌ల ప్లాట్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆ అపార్ట్మెంట్‌లో పది డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లను అద్దెకు తీసుకునేందుకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష అపార్ట్మెంట్ యజమాని గొల్ల బాలప్పతో మాట్లాడారు. ఆయా డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లలో అవసరమైన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసి నెల రోజులలో త్వరగా నిర్మించి ఇవ్వాలని యజమానికి సూచించారు. అనంతరం కలెక్టర్ మండలంలోని అప్పక్ పల్లి వద్ద నిర్మిస్తున్న కొత్త జిల్లా ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రి భవనంలోని రెండో

మిగతా 2లో

# మొదలైన ప్రత్యేకాధికారుల పాలన

## - సాధారణ సర్వసభ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** రానున్న వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధికారులను ఆదేశించారు శుక్రవారం మధ్యాహ్నం అచ్చంపేట పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ శాంతా లోక్యనాయక్ అధ్యక్షతన నిర్వహించిన అచ్చంపేట మండలం సాదారణ సర్వ సభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు శుక్రవారం నుండి తెలంగాణ రాష్ట్రం లో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పరిపాలన మొదలైందని వెంటనే ప్రత్యేకాది కారులు తమకు కేటాయించిన గ్రామాలలో ప్రజలకు అందుబా టులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని కోరారు రానున్న వేసవికాలంలో ప్రజల కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్య లు తీసుకోవాలని సూచించారు ఏమైనా తాగునీటి, విద్యుత్ సమస్యలు ఉంటే సంబంధిత శాఖ అధికారుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సూచించా రు తన దృష్టికి వచ్చిన వాటిని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు నియో జకవర్గంలో పెండింగ్లో ఉన్నటువంటి పనులను వెంటనే పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఎంపీడీవో మధుసూ ధన్.జెడ్పీటీసీ మంత్రియా నాయక్. కృష్ణయ్య, అధికారులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఈనెల 19 నుండి మార్చి 27 వరకు నిర్వహించనున్న మన్యంకొండ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయన జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ తో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన తాగునీరు, శానిటేషన్, టాయిలెట్లు ,బందోబస్తు రద్దీ నియం త్రణ వంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భ గా ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశా రు. బ్రహ్మోత్సవాలను సవ్యంగా నిర్వహించేందుకు శాంతిభద్రత కమిటీ, ఫెస్టివల్ కమిటీ, వాటర్,శానిటే షన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వంటి కమిటీలను ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ .మోహన్ రావు ,ప్రొబిషనరీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చిత్తరం జన్, అదనపు ఎస్పీ రాములు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస రాజు, మన్నెంకొండ దేవస్థానం చైర్మన్ అలహరి మధుసూదన్, డిఎస్పి మహేష్ ,జిల్లా అధికారులు హాజరయ్యారు.

### తెలంగాణను ఎడారిగా మార్చేందుకు

# కాంగ్రెస్ కుట్ర

## - సాగునీటి నిర్వహణ చేతకాక చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..!
## - కృష్ణా జలాలను కేంద్రంకు అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గెజిట్ విడుదల
## - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇష్టారీతిన ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికల పడుతోందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలను హామీల నుంచి దృష్టి మళ్లించేందుకే కృష్ణా జలాల వివాదాలను సృష్టిస్తున్నట్లు అర్థమవుతుందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాలపై హక్కులను ఏపీకి కట్టబెడుతోందన్నారు. ప్రాజెక్టులపై అధికారం కేంద్రానికి అప్ప చెబుతోందన్నారు. 2021లో కేంద్రం ప్రాజెక్టులను ఆధీనంలోకి తీసుకునేందుకు గెజిట్ జారీ చేసిందని, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు అప్పగించాలని ఒత్తిడి పెంచింది. అయితే దీనికి కెసిఆర్ అంగీకరించలేదన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రతి క్షణం గుర్తు చేస్తూ కేంద్రాన్ని కట్టడి చేశారన్నారు. ప్రాజెక్టులు అప్పగిస్తే కీలకమైన విద్యుత్ ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందన్నారు. మనలిఫ్ట్‌లు నడవాలంటే కరంటు కావాలి కదా.. ఇప్పటికే శ్రీశైలం జలాశయం నుంచి పోతిరెడ్డి పాడు ద్వారా ఆంధ్రప్రదేశ్ లెక్కలేనంత నీరు తరలించుకుపోతుంటే ఇక్కడ కృష్ణ బేసిన్లో ఉన్న పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో ఎండిపోతు ఉన్నాయన్నారు. కృష్ణ బేసిన్ అవుతలి ప్రాంతంలోని

మిగతా 2లో

## పార్టీ మారే ఆలోచన నాకు లేనేలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగిస్తాను కానీ పార్టీ పనులకు ఉపయోగించనన్నారు. నేను ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడినట్టు రుజువు చేస్తే దేనికైనా సిద్ధం నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి మల్కాజ్‌గిరి లో పోటీ చేస్తాడని ప్రచారం ఉంది. పార్టీ మారాల్సి వస్తే కెసిఆర్ కు నా నియోజకవర్గ ప్రజలకు చెప్పకుండా ఎక్కడికి వెళ్ళను అని ఆయన స్పష్టం చేశారు.

## అభివృద్ధికి కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తేజస్ నందలాల్ పవార్‌కు అభినందనలు తెలిపారు. కొత్తకోటలో మార్కెట్ నిర్మాణానికి రెవెన్యూ అధికారుల సహకారంతో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, కొత్తకోటలో 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు శ్రమిస్తున్నట్లు తెలిపారు. కరెంటు విషయంలో ప్రజలు ఎలాంటి దిగులు చెందవద్దని 24 గంటలు కరెంటు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నీటి, శానిటేషన్ సమస్యలు పరిష్కారం కోసం అధికారులతో సమన్వయంతో చర్చించి ముందుకు వెళ్లేలా క్రుషి చేస్తామన్నారు. రోడ్ల విస్తరణ పనులు కొనసాగించి, కొత్తకోట ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కొత్తకోటలో ఉర్దూ కళాశాల ఏర్పాటుకు మంత్రితో చర్చించినట్లు వెల్లడించారు.

## జిల్లా ఆసుపత్రులను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

అంతస్తులో విశాలమైన హాల్స్ ను మెడికల్ కళాశాల మొదటి సంవత్సర తరగతుల నిర్వహణ కోసం పరిశీలించారు. వాటితో పాటు 4 ల్యాబ్ ల ఏర్పాటుకు అవరమైన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రిలో రెండో అంతస్తులో మిగిలిన పనులన్నింటినీ నెల రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ జైపాల్ రెడ్డి, సంబంధిత ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆయకట్టుకు ఏపీ బలవంతంగా నీటిని తరలిస్తోందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పోతిరెడ్డిపాడుకు బొక్క పెట్టారని, ఆ రంధ్రాన్ని పెద్దగా చేసుకుని రోజుకు ఎనిమిది టిఎంసిలు తరలించుకు పోయేంత కాలువలు, హెడ్ రెగ్యులేటర్ నిర్మించారు. అప్పుడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు పట్టించుకో లేదన్నారు. ఆ ఫలితంగానే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తిరిగి ఇప్పుడు కూడా పాత పద్ధతిని కాంగ్రెస్ అవలంబిస్తోందని, దీనికి ఉదాహరణ నిన్న జరిగిన కృష్ణా బోర్డు సమావేశంలో అధికారులు ప్రాజెక్టులను బోర్డు పరిధికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇదే విషయాన్ని ఏపీ తెలంగాణ ఈఎన్సీలు కూడా మీడియా సాక్షిగా బయటపెట్టారన్నారు. ఇప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాకే అతి పెద్ద కష్టం వచ్చి పడిందని, ప్రస్తుతం ఉన్న జూరాల జలాశయం కింద అతి తక్కువ ఆయకట్టుకే సాగునీరు అందుతుందన్నారు. తెలంగాణ సాధించిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణా జలాల వినియోగాన్ని పెద్ద ఎత్తున పెంచిందన్నారు. అసంపూర్తిగా ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, రాజీవ్ బీమా, కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసిందన్నారు. దీనివల్ల లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు చేపట్టి మొదటి దశ ఎత్తిపోతను విజయవంతంగా కేసీఆర్ ప్రారంభించారన్నారు. దాదాపు 80 శాతం పనులు ఈ ప్రాజెక్టు కింద పూర్తయ్యాయన్నారు. ఈ తరుణంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టులను కేంద్రానికి, ఏపీకి అప్పగించేందుకు నిర్ణయం తీసుకుందని, ఇక ఉమ్మడి పాలమూరు జిల్లాకు మట్టే మిగులుతుందన్నారు. మరోసారి కృష్ణాజిల్లాలపై హక్కుల కోసం ఉద్యమం ప్రారంభించాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులపైకి వెళ్లి హక్కులను నిలదీసేందుకు కూడా మనకు అవకాశం లేకుండా కేంద్ర ప్రభుత్వ బలగాలను పెట్టారని, సాగర్ కుడివైపు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఆక్రమించుకుందన్నారు. అటువైపు తెలంగాణ అధికారులనే పోనివ్వడం లేదు. మరి బోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే మరింత ఇష్టారాజ్యంగా మారదన్న గ్యారెంటీ ఏంటి.. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదు అని ప్రశ్నించారు.ప్రజలు ఆలోచన చేయాలని, ప్రధానంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసులు కృష్ణాజిల్లాలో జరుగుతున్న అన్యాయాన్ని అవగాహన చేసుకుని చైతన్యవంతులు కావాలన్నారు. కేసీఆర్ ఒక్కరే తెలంగాణ హక్కులకు రక్షణ అనేది అందరూ గుర్తిస్తేనే తెలంగాణ భవిష్యత్తు బాగుంటుందన్నారు.

## ఎస్సైను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** అల్లంపూర్ ఎస్సైగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏ నాగరాజును శుక్రవారం రోజు అల్లంపూర్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవలే గతంలో విధులు నిర్వహించిన ఎం రమేష్ స్థానంలో అలంపూర్ ఎస్ఐగా బాధ్యతలు ఏ నాగరాజు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు నాయుడు సంత మార్కెట్ శీను పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎస్సై ఏ నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించి మండలంలో ఆయా గ్రామాలలో అందరి ప్రజల అభిమానాలు పొందాలని వారి సందర్భంగా ఎస్ఐను కోరారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు

**లింగాల మేజర్ న్యూస్:** సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం తిరిగి గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే వరకు వివిధ శాఖల గెజిటెడ్ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచా యతీలు వెళ్లాయి. ప్రభుత్వ నిబంధనాలను పాటిస్తూ పంచాయతీరాజ్ చట్టం సక్రమంగా అమలుపరిచే విధంగా దిశ నిర్దేశం చేస్తూ ప్రభుత్వం గజిటెడ్ అధికారులను గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 29న గ్రామ పంచాయతీల సంబంధించిన అన్ని రికార్డులను పంచాయతీ కార్యదర్శులు స్వాధీన పరుచుకున్నారు. సర్పంచులు, ఉపసర్పంచుల డిజిటల్ సంతకాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల పేర్లను జిల్లా కలెక్టర్ల ప్రభుత్వానికి సూచించగా తమకంటే పై స్థాయి హోదా కలిగిన వారినే ప్రత్యేక అధికారులగా నియమించాలని గ్రామ కార్యదర్శుల అభ్యంతరాలను, సూచనలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన గజెటెడ్ అధికారులను జనాభా ప్రతిపాదికన రెండు నుంచి నాలుగు గ్రామపంచాయతీలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించింది. లింగాల మండలంలోని 23 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. లింగాల, అప్పాయి పల్లి ,ధారారం గ్రామపంచాయతీలకు మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి (మొబైల్ నెంబర్ 9704447462), అంబటిపల్లి, రాయవరం, క్యాంపు రాయవరం, కేసీతాండలకు ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఏఈ బలరాం (9440110740), సురాపూర్, పద్మన్నపల్లి, అప్పాపూర్ పెంట లకు ఎంపీడీవో గీతాంజలి (9000415629), శాయిన్ పేట ,అవుసలికుంట, చెన్నంపల్లి లకు తహశీల్దార్ ఉమా (9000101487), కోమటికుంట, కొత్తకుంటపల్లి, జిలుగుపల్లి, ఎంసీతాండాలకు ఎంపీఓ కర్ణ నాయక్ (9440073858), వల్లభాపూర్, రాంపూర్, మగ్దూంపూర్ లకు పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు(8985201734), బాకారం, శ్రీరంగాపురం, దత్తారం గ్రామపంచాయతీలకు ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ రవి కుమార్ (9542242002) గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికార బాధ్యతలను స్వీకరించి గ్రామ కార్యదర్శుల ద్వారా గ్రామాలలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి పల్లె ప్రగతిలో భాగస్వాములవుతున్నారు.

## నేటి బాలలే రేపటి బావిభారత పౌరులు

### - బాలల సంరక్షణ అధికారి కుమారి యాదమ్మ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నేటి బాలలే రేపటి బావిభారత పౌరులు కనుక బాలల హక్కులను కాపాడేది ప్రతిఒక్కరి బాధ్యత ప్రతిఒక్క తల్లిదండ్రులు పిల్లలను లింగ వివక్షత చూపకుండా సమానంగా పెంచాలని, కుమారి యాదమ్మ తెలిపారు. జిల్లా కేంద్రం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లోమహిళ శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల రక్షణ చట్టాలు-హక్కుల పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సున్నా నుండి 18 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి ఒక్కరూ బాలలే అని అన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం-2006, పోక్సో యాక్ట్ 2012, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం-1994, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సేవలు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098,100 అంశాలపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీపీయు సోషల్ వర్కర్ నరేందర్, సీహెచ్ఎల్ కేస్ వర్కర్ రవిరాజు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాపన్న నాయుడు ,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం : డీఈఓ అబ్దుల్ గని



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలంలోని ఇటుక బట్టీల దగ్గర నడుస్తున్న వర్క్ సైట్ స్కూల్ లను సందర్శించిన నారాయణపేట జిల్లా డీఈవో అబ్దుల్ గని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ బాల బాలికలను 14 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను ఎవరైనా వాళ్లను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వేరే ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికుల పిల్లల వివరాలను తెలుసుకొని, వారి చదువుకు ఆటంకం కలగకుండా వారికొరకు వర్క్ సైట్ స్కూల్ లు ఎర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా కన్మనూర్ పాఠశాల, గాజులయ్య తండా పాఠశాలను సందర్శించి అకాడమిక్ స్టాండర్డ్స్ పెంచవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్, హెచ్‌ఎం సదన్ రావు, సీఆర్పి శివ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును ప్రారంభించిన కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము అందుబాటులోకి రావడం సంతోషకరమని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి జి.రవినాయక్ అన్నారు. 2 కోట్ల రూపాయల వ్యయంతో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో నిర్మించిన నూతన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును శుక్రవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాము కలెక్టరేట్ ఆవరణలో ఉండడం వల్ల తరచు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తనిఖీకి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సందర్శనకు, అనువుగా ఉంటుందని, దీంతోపాటు, 24 గంటలు భద్రత కల్పించేందుకు,కలెక్టర్ ,అదనపు కలెక్టర్ల లాంటి ఉన్నతాధికారులు తరచు తనిఖీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ఈనెల 5వ తేదీ నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత తనిఖీ ప్రారంభం అవుతున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా మొదటి తనిఖీకి సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీల కు ముందే లేఖ ద్వారా తెలియజేయాలని అన్నారు. సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అందరూ హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన అన్ని రకాల అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ విషయంపై సంబంధిత ఈఆర్వోలు చర్యలు తీసుకోవాలని, ఏఈఆర్ ఓ లు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వెంటనే అభ్యంతరాల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఆదేశించారు. మహబూబ్ నగర్ ఈఆర్వో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్చర్ల ఈఆర్వో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ .మోహన్ రావు, దేవరకద్ర ఈఆర్వో ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, టిఎస్ఎమ్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోవిడ్ కష్టకాలంలో గ్రామాల్లో పేదలకు ఉపాధి హామీ పథకం అండగా నిలిచింది

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కోవిడ్ కష్టకాలంలో గ్రామాల్లో పేదలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అండగా నిలిచిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం (19వ వార్షికోత్సవ) సందర్భంగా అదనపు కలెక్టర్ ఎల్బీ సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కోవిడ్ కష్టకాలంలో గ్రామాల్లో పేదలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అండగా నిలిచిందని అన్నారు. రూరల్ ట్రాన్స్ఫర్మేషన్‌లో ఎంఎన్ఆర్ఈజీఎస్‌ది కీలకపాత్ర అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ సిబ్బందికి ఎంఎన్ఆర్ఈజీఎస్ 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్‌లో నరేగాది కీలక పాత్ర అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ స్కీమ్ ను ఇలాగే ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ నరసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులపై దాడులు చేయకూడదు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి రాజోలి మండలాలలోని వివిధ ప్రైవేట్ పాఠశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ శుక్రవారం శాంతినగర్ లోని సిఐ ఆఫీస్ దగ్గరకు వచ్చి ప్రవేట్ స్కూల్ బస్సుల పై జరుగుతున్న దాడుల గురించి తగిన చర్యలు తీసుకునగలరని శాంతినగర్ సిఐ శివశంకర్ గౌడ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఇట్టి విషయానుకగుణంగా శాంతినగర్ సిఐ మాట్లాడుతూ ఎవరైనా ప్రైవేట్ స్కూల్ బస్సులపై దాడులు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున బడతాయి అని హెచ్చరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ప్రైవేట్ స్కూలు యాజమాన్యంకు సంబంధించిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మెంబర్స్ పాల్గొన్నారు.

## 773 సర్వే నంబర్ పై సమగ్ర విచారణ చేపట్టాలని తహశీల్దార్‌కు వినతి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండలం ఎన్మనగండ్ల గ్రామ శివారులో నవాబుపేట్ మండల కేంద్రానికి సమీపాన గల ఎర్రకుంట దగ్గర సర్వే నెం 773 యందు 1-30(ఒక ఎకరం ముప్పై గుంటలు) ప్రభుత్వ భూమిని మాడెమోని అనంతమ్మ పేరుమీద ఆమె భర్త మాడెమోని నర్సిములు తప్పుడు పత్రాలు సృష్టించి,వారి యొక్క కులము బీసీ-ముదిరాజ్ ఉండగా కోర్టు అఫిడవిట్ లో షెడ్యూల్ కులానికి చెందిన వారముగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి అక్రమంగా కబ్జా చేసినారు. ధరణి పోర్టల్ లో వారి పేరుపైన అమలు చేసుకొని పాస్ బుక్కులు పొందినారు. గ్రామస్తులు దీనిపై ఎమ్మార్వో గారిని కలిసి సమగ్ర విచారణ జరపాలని ఇట్టి అన్యాక్రాంతం అయిన భూమిని రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకోవాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి నర్సింహులు చిర్ప సత్యనారాయణ శ్రీనివాస్ చెక్కల శివకుమార్ బంక ఆంజనేయులు బంక వెంకటయ్య దేవని ఆనంద్ నీలకంఠ నర్సింహులు రాములు తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచు రాముకు ఘన సన్మానం



**కోయిలకొండ మేజర్ న్యూస్** ,మండలంలోని ఆచార్యపూర్ సర్పంచ్ రాము కు శుక్రవారం గ్రామ ప్రజలు ఘన %శీ% గా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి కొరకు ఎంతగానో కృషి చేశానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామ ప్రజలు ఆయనను పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీజా రెడ్డి. ఉప సర్పంచ్ శాంతమ్మ. మై బన్నా. బుచ్చన్న. సత్తి. గోపాల్ వార్డు సభ్యులు. ఆశ కార్యకర్తలు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గావ్ చలో ఘర్ చలో సమీక్ష సమావేశం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాకాసి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో గావ్‌చలోఘర్ చలో కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు కొత్త కాపు శివారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మోగించే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో పలికి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని పల్లెకి పోదాం ఇంటికి పోదాం అనే నినాదంతో వెళ్లాలని సూచించారు గ్రామాల వారిగా ఇన్చార్జిలను నియమించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ సీతారాములు జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ యాదవ్ తిరుపతిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు నాగరాజు అశోక్ రెడ్డి కేశవులు మండల ఉపాధ్యక్షులు వామన్ గౌడు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వెంకటాచలం వెంకటేష్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్ బుత అధ్యక్షుడు శివకుమార్ శివ పరశురాం తదితరులున్నారు.

### పొలైట్ మాడల్ స్కూల్ బ్రోచర్ ఆవిష్కరణ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలోని పొలైట్ మాడల్ స్కూల్ ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ స్వప్న కిసాన్ రావు ఉప సర్పంచ్ నీలి నరసింహులు, వార్డ్ మెంబర్స్ రవీందర్ రెడ్డి నరేష్ బాలన్న ప్రభు కు గార్లకు శాలువాలతో సన్మానించిన పోలైట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ కథలయ్య యాదవ్ మరియు ఉపాధ్యాయ బృందం.

# ప్రజల ప్రాణాలు కాపాడటమే పోలీస్ శాఖ ప్రథమ లక్ష్యం

- రోడ్డు ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు
- వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం : జిల్లా ఎస్పీ హర్షవర్ధన్
- బాలానగర్ పెద్దాయపల్లి చౌరస్తాలను పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్ పోలీసు ఉన్నత అధికారులు



**బాలానగర్ మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి 44తో పాటు బాలానగర్ కూడలి పెద్దయపల్లి కూడలిలలో ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ హర్ష్ వర్ధన్ తెలిపారు శుక్రవారం ఐపిఎస్ చిత్తరంజన్‌తో పాటు జిల్లా పోలీస్ ఉన్నత అధికారులతో కలిసి బాలనగర్ చౌరస్తా పెద్దయ్యపల్లి చౌరస్తాలలో గతంలో ప్రమాదాలు జరిగిన విధానాన్ని పరిశీలించారు గత నెలలో బాలానగర్ చేరస్తాలో సంత రోజు రోడ్డు ప్రమాదం జరిగి ఐదు మంది దుర్మరణం చెందారని అలాంటి ప్రమాదాలు మరోసారి జరగకుండా చర్యలు చేపడతామని శుక్రవారం సంత రోజు కావడంతో బాలనగర్ చౌరస్తా ప్రాంతాన్ని, పెద్దయపల్లి చౌరస్తా అలాగే ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించామని వాహనాల వేగాన్ని తగ్గించేందుకు జిఎంఆర్ టోల్ ప్లాజా వారితో చర్చించామని సిమెంటు స్పీడ్ బ్రేకర్స్ ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వారు కూడా సానుకూలంగా స్పందించి ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడటమే పోలీస్ శాఖ ప్రథమ లక్ష్యమని ప్రమాదాల నివారణకు స్థానిక ప్రజలతోపాటు సంబంధిత శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు సహకరించాలని అప్పుడే ప్రమాదాల నివారణను అరికట్టవచ్చని ప్రతి శుక్రవారం సంత రోజు బాలానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ కానిస్టేబుల్ లను ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ చిత్తరాంజన్, ఏఎస్పి రాములు, డిఎస్పీ మహేష్, జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జున గౌడ్, బాలనగర్ ఎస్ఐ తిరుపాజీ, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నా : సర్పంచ్ స్వప్న కిషన్ రావు

### - స్పెషల్ ఆఫీసర్‌కు చార్జీ సీట్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో సర్పంచ్ స్వప్న కిషన్ రావు సేవలు మరువలేనివని, గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమని గత ఐదు సంవత్సరాలుగా కౌకుంట్ల మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికై, గ్రామాన్ని అభివృద్ధి సంక్షేమం వైపు తీసుకువెళ్లిన సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, పదవీకాలం ముగియడంతో శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరుడిగా ఐదేళ్లుగా విధులు నిర్వహించిన సర్పంచ్ స్వప్న కిషన్ రావు గ్రామస్తుల బాగు కోసం పని చేశారని వారి సేవలను కొనియాడారు. అనంతరం సర్పంచ్ స్వప్న కిషన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించి అనేక అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకోవడం జరిగిందని ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తే సత్ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు దిగిపోక తప్పదని ప్రజల మన్ననలను పొందిన నాయకులు ప్రజల సేవలో మరియు గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవడం ఒకఅదృష్టంగా భావిస్తున్నానని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అలాగే గత ఐదు సంవత్సరాలుగా నాకు పరిపాలనపరంగా సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, గ్రామస్తులకు, ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ భాస్కర్ కు చార్జ్ సీట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భాస్కర్, ఎంపీటీసీ కిష్టన్న, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్స్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్, సాంబశివుడు, నీలి ఆంజనేయులు, ప్రభు, కృపాదానం, వెంకటేష్ ,రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల గ్రామంలో ఘనంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వార్షికోత్సవం






**అయిజ రూరల్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండలం ఉప్పల గ్రామంలో నర్సరీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 19వ వార్షికోత్సవవంనం ఎంపీడీవో సాయి ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత ప్రభుత్వం భారత రాజ్యాంగం ద్వారా 2005 వ సంవత్సరములో అమలులో తీసుకువచ్చిన. ఈ చట్టం ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరములో నైపుణ్యము లేని వయోజనులందరికీ ప్రతి గ్రామీణ కుటుంబంలో పనిని కోరిన వారికి ఆ గ్రామీణ పరిధిలో 100 పని దినములు కనీస వేతనం వచ్చేలాగా చట్ట పరమైన హామీ ఇస్తూ ఈ పథకం ను ప్రవేశ పెట్టిన విషయం మనకు అందరికి తెలిసిన విషయమే అంతటి మేలు చేకూరుస్తున్న ఈ కార్యక్రమంను ప్రజలకు ఎంతో గొప్పగా అందిస్తున్న అధికారులు దానిని గుర్తు చేసుకుంటూ ఇలా ఒకరోజును జరుపుకోవడం అనేది ప్రజలఅందరికి సంతోషించ దగ్గ విషయం. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీడీవో సాయి ప్రకాష్ మాజీ ఎంపీపీ సుందరజ్ ఈ సందర్భంగా వంద రోజులు పని పూర్తి చేసిన వాళ్లకు సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సాయి ప్రకాష్ మాజీ ఎంపీపీ సుందర మాజీ సర్పంచులు, ఇసి అశోక్ , టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి తులసి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మప్ప మరియు ఉపాధి హామీ కూలీలు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైన క్రీడాకారిణి





**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 1న నారాయణపేట జిల్లా సింగారం బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి సీనియర్ మహిళల ఖో ఖో ఎంపికలలో మక్తల్ మండలం పరిధిలోని గుర్ల పల్లి గ్రామానికి చెందిన కూలి పని చేసే లక్ష్మి తమ్మప్ప పెద్ద కూతురు అనిత రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైంది. చిన్నతనంలో తండ్రి తమ్మప్ప చనిపోవడం మూలంగాతల్లి లక్ష్మి కూలి పని చేస్తూ, తన ఇద్దరు బిడ్డలను చదివిస్తుంది. ప్రస్తుతం అనిత హైదరాబాద్ దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో పిఈటి ట్రైనింగ్ చేస్తున్నది. అనిత తన కోచ్ పి ఈ టి బి. రూప ప్రోత్సాహంతోమహిళల ఖో ఖో ఎంపికలలో పాల్గొని ,క్రీడా మెలకువలను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ఎన్ ఐ ఎస్ ఖో ఖో కోచ్ , పీఈటి బీ.రూప విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ ఖో ఖో పోటీలకు ఎంపికైన అనిత ఈ నెల 9 నుండి 11 వరకు భువనగిరిలో జరుగు రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ ఖో ఖో పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు తరపున ఆడుతుందని బి.రూప తెలిపారు. రాష్ట్రస్థాయి ఖో ఖో సీనియర్ మహిళల పోటీలకు ఎంపికైన అనితను, అందుకు కృషి చేసిన కోచ్ బి.రూపను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా డి వై ఎస్ ఓ. వెంకటేష్ శెట్టి, గ్రామం ప్రజలు అభినందించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
3 ఫిబ్రవరి 2024

## ఘనంగా ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవం మండలంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హుస్సేన్ అప్ప ఏపీ ఓ నరేందర్ ఏ ఈ భాస్కర్ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీతోనే పల్లెలు ప్రగతి పథంలో : ఎంపీడీఓ కథలప్ప



**వీపనగండ్ల (మేజర్‌న్యూస్):** ఉపాధిహమి పథకం రైతులకే కాకుండా గ్రామాలలో అభివృద్ధి పనులకు దోహదపడుతుందని ఎంపీడీఓ కథలప్ప అన్నారు. శుక్రవారం వీ పనగండ్ల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ హాల్ లో ఉపాధిహామీ పథక ఆవిర్భావ దిత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో ఏపీవో శేఖర్ గౌడ్ ఉపాధి టిఎలు. ఎఫ్ఎలు. కంప్యూటర్ ఆపరేటర్ లు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌కు ఘనసన్మానం




**కౌకుంట్ల మేజర్ న్యూస్:** గత ఐదు సంవత్సరాలుగా కౌకుంట్ల మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాన్ని అభివృద్ధి సంక్షేమ వైపు మరియు మా పాఠశాలకు సహాయ సహకారాలు అందించి, పాఠశాలలో ప్రతి కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ స్వప్న కిషన్ రావు మరియు ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్స్, పదవి కాలం ముగియడంతో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా వారిని సాల్వతో సన్మానించారు.

## ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలో ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి అధికారులకు,నాయకులకు మరియు రైతులకు, కూలీలకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ రంగపుర్ జెడ్పీటీసీ మరియు డీసీసీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వారితో పాటు మండల పంచాయతీ అధికారి రాజు, ఎపిఒ గట్టయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నందకిషోర్ ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల ఉపాధ్యక్షుడు విష్ణు ముదిరాజ్ కబలాపూర్ ఎంపీటీసీ ఎల్లస్వామి యాదవ్ టాన్ అధ్యక్షుడు బి. గోవింద్, రామచంద్రి, రైతు కమిటీ అధ్యక్షుడు పి. రాములు యాదవ్, రామరాజు, తిరుపతయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు నగరాల చందు మరియు ఉపాధి హామీ కూలీలు మహిళలు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ లావాదేవీలపై అవగాహన

## - డిసిసిబి సేవలను సద్వినియోగపరచుకోండి - డిసిసిబి మేనేజర్ ఎం శేఖర్



**లింగాల,మేజర్ న్యూస్:** బ్యాంకు లావాదేవీల్లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డిసిసిబి అచ్చంపేట మేనేజర్ ఎం శేఖర్ అన్నారు. శుక్రవారం దత్తారం, సురా పురం గ్రామాలతో పాటు లింగాల లోని సింగిల్ విండో కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీల పై రైతులకు, ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిసిబి బ్యాంక్ లో ఖాతాదారులకు ఆకర్షనీయమైన పథకాల ద్వారా లబ్ది చేకూర్చే విధంగా సౌకర్యాలను విస్తరింపజేసి మెరుగైన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. డిసిసిబి అందిస్తున్న సేవలను వినియోగించుకునే విధంగా ప్రతి ఒక్కరూ ఖాతాలను తెరవాలని సూచించారు. 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు రు. 436 చెల్లిస్తే నిర్ణీత గడువు సంవత్సరంలోగా ఏలాంటి ప్రమాదాల ద్వారా మరణిస్తే 2 లక్షల బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. 50 నుండి 70 మధ్య వయసు వారికి ప్రధాన సురక్షా యోజనా పథకం కింద రు. 20 సంవత్సరానికి చెల్లిస్తే యాక్సిడెంటల్ పాలసీ క్రింద 2 లక్ష ల బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. అచ్చంపేట డిసిసిబీ బ్యాంక్‌లో ఋణాలు తిస్కోవలనుకున్న రైతులు పంట రుణానికి ఒక సంవత్సర కాల పరిమితితో మంజూరు చేస్తున్నదని, మీ పంట రుణానికి సంవత్సరం వరకు కేవలం 7% సాధారణ వడ్డీ మత్రమే వసూలు చేయు బడుతుందన్నారు. సంవత్సరం లోపల తిసుకున్న ఋణం బాపతు చెల్లిస్తే సకాలంలో చెల్లించినందుకు గాను ప్రోత్స హాకరంగా మరో మూడు శాతం కేంద్ర ప్రభుత్వం వడ్డీ రాయితీని పొందవచ్చునని తెలిపారు. ఇలాంటి రాయితీలు 30 వేల నుండి మూడు లక్షల ఋణం వరకు వర్తిస్తాయన్నారు. మీ పంట రుణాన్ని గడువు సంవత్సరం లోపల చెల్లించకపోతే తరువాతి కాలానికి నూటికి రు. 13 చొప్పున చక్ర వడ్డీ విధించబడుపోతుందని హెచ్చరించారు. ఒక లక్ష రూపాయల పంట రుణాన్ని తీస్కుని సంవత్సరం లోపల తిరిగి చెల్లించి పునరుద్ద రించుకొకపోతే తీవ్రంగా నష్ట పోతారని గుర్తుచేశారు. ప్రతి రైతు కు ఏకరాకు 4 లక్షల రూపాయలు ఋణం ఇవబడుతుందన్నారు. ప్రతి రైతు తమకు కావలసిన ఋణ లు తిసుకోని సద్వినియోగపరుచుకుంటూ సకాలంలో డబ్బులను తిరిగి చెల్లించడమో,రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. గేదెలు,గొర్రెలు, ఇళ్ల నిర్మాణానికి, ఉన్నత విద్య తదితర లోన్స్ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రైతులు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో డి సిసిబి ఫిల్డ్ ఆఫీసర్ మోహన్, సుపర్వేజర్ వెంకటయ్య, లింగాల సిఈఓ పాండు, రైతులు శ్రీనివాస్ యాదవ్, సుధాకర్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలను తొలగించాలి అని తహశీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు





**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** చౌదూర్ గ్రామ శివారులో తనకు తెలియకుండానే ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను తొలగించాలి అని తహశీల్దార్ మల్లికార్జున రావుకు పోలీసుల కు రైతు ఫిర్యాదు చేశారు. పక్కనే ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్‌యజమాని తన పొలంలో స్తంభాలు ఏర్పాటు చేశారు అని తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. జేసీబీ సహాయంతో తన పొలం పనులు చేస్తున్న సందర్భంగా జేసీబీ యజమానిని బెదిరింపుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించారు. ఇదంతా క్రషర్ మిషన్ ఏర్పాటు చేసిన వారితో పాటు కొందరు నాయకులు చేస్తున్నట్లు అధికారులకు విన్నవించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చౌదూరు గ్రామ యంపీటీసీ గోపికృష్ణ లింబ్యా నాయక్ ఉప సర్పంచ్ భర్త ఆంజనేయులు చిన్నయ్య మల్లేష్ రైతులు ప్రజలు ఉన్నారు.

## ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో చేపల మార్కెట్ మటన్ మార్కెట్ వద్దు

### - ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ నడీబొడ్డున ఉన్నటువంటి రోడ్లు భవనాల అతిథి గృహాన్ని అభివృద్ధి పేరుతో పాత భవనాన్ని కూల్చి కొత్తగా చేపల మార్కెట్, మటన్‌మార్కెట్‌ను నిర్మించాలని తలపెట్టిన గత ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ వివిధ ప్రజా సంఘాల, కుల సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు నిరసన కార్యక్రమాలు చేపట్టినారు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పూలే అంబేద్కర్ జాతర ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బోయలపల్లి నర్సిములు మాట్లాడుతూ జనారణ్యంలో, కళాశాలలు చుట్టుపక్కన ,దేవాలయాలకు దగ్గరలో, క్రైస్తవుల సమాధులు పక్కన మటన్, చేపల మార్కెట్ నిర్మించాలని తలపెట్టిన ఆలోచనను ప్రభుత్వం వెంబడే విరమించుకోవాలని దానికి బదులుగా స్టడీ సర్కిల్ గాని గ్రంథాలయం కానీ విద్యా వైజ్ఞానిక కేంద్రం నిర్మించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో దళిత క్రిస్టియన్ దండోరా ఉమ్మడి జిల్లా కన్వీనర్ మామిడి శామ్యూల్, మాలల ఐక్య వేదిక రఘునాథ్, టి. ఎం. ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు సిరిసినోళ్ళబాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మావోల అపూర్వ కలయిక : పాలకులు మాజీలను ఆదుకోవాలి




**వీపనగండ్ల(మేజర్ న్యూస్ ):** సుదీర్గ కాలం మావోయిస్టు పార్టీలో పనిచేసి వివిధ కారణాలతో జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టుల అపూర్వ కలయిక కార్యక్రమం శుక్రవారం వీపనగండ్ల జరిగింది. వీపనగండ్ల కు చెందిన మాజీ మావోయిస్టు ఎత్తం కృష్ణయ్య(అలియాస్ జనార్దన్)నూతనంగా నిర్మించిన పౌల్ట్రీ షెడ్ ప్రారంభం సందర్బంగా ఈ కలయిక చోటుచేసుకుంది. పలువురు మాజీలు తమ తమ ఇబ్బందులను ఏకరువు పెట్టారు. పాలక ప్రభుత్వాలు మాజిల పట్ల చిన్నచూపు చూస్తూ మాజీలకు ప్రభుత్వ పరంగా ఉపాధి కల్పనకు దూరం చేస్తున్నారని వాపోయారు. జనజీవన స్రవంతిలోకి వచ్చే మావోయిస్టులకు ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పడమే తప్ప అచరణలో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టుల జీవనవిధనానికి అనుగుణంగా పాలక ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్పొరేషన్ ఋణలాలను ఇప్పించి ప్రభుత్వమే పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాళన్నారు. ప్రభుత్వం మాజీలు స్వాశక్తితో ఎదిగిలే ప్రోత్సహించిన నాడే మాజీలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. మాజీల అభ్యున్నతి కోసం ఎక్ నయా భరోసా ఫౌండేషన్ ను నెలకొల్పడం జరిగిందన్నారు. కలయిక కార్యక్రమానికి మాజిలే. కాకుండా ప్రజాప్రతినిధులు. పోలీస్ ఉన్నతధికారులు వచ్చి మాజీ ల సాధక బాధలు విన్నట్లు తెలిసింది.

## టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా జలగరి అశోక్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఐజకు చెందిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్ సంఘ కార్యకర్తగా భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం పనిచేసినందుకు గుర్తుగా జాతీయ పార్టీ టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖకు పేరును సిఫారసు చేశారు. శుక్రవారం కేంద్ర టెలికమ్యూనికేషన్ పిహెచ్పిసెక్షన్ నుండి వచ్చిన నియామక పత్రాన్ని జిల్లా టెలికాం కార్యా లయంలో టెలికాం అధికారి లక్ష్మీకాంత్ ద్వారా ఉత్తర్వులు పొందారు. టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్గా నా నియామకానికి సహకరిం చిన పార్టీ పెద్దలకు, జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణకు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతికి, జిల్లా పార్టీ కమిటీకి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలోని బిఎస్ఎన్ఎల్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలియజేశారు.

## 4 న సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలల్లో సిఈఓ అర్హత పరీక్ష



**లింగాల,మేజర్ న్యూస్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలలో సిఈఓ 2024 - 25 సంవత్సరం ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 4న అర్హత పరీక్ష నిర్వహించన్నట్లు సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి తెలిపారు. శుక్రవారం లింగాలలోని గురుకులంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం నాడు లింగాల గురుకులంలో నిర్వహించే ఈ అర్హత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. లింగాల కేంద్రంలో 456 మంది విద్యార్థులు అర్హత పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఆన్ లైన్ లో హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షకు వచ్చే సమయంలో విద్యార్థులు రైటింగ్ ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఆధార్ కార్డు, హాల్ టికెట్, వాటర్ బాటిల్ వెంబడి తెచ్చుకోవాలని సూచించారు.

## మోడీ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకొద్దాం



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** కేంద్రంలో ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని మరోసారి అధికారం లోకి తీసుకొద్దామని అల్లంపూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు నాగ మద్దిలేటి అన్నారు. శుక్రవారం రోజు పట్టణంలో 274, 275, పోలింగ్ బూతులలో గౌవు చలో ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు మదిలేటి ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలకు బిజెపి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు దేశంలో ప్రతి ఒక్క కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం నుండి అనేక పథకాలను అందించడం జరిగిందని ప్రతి మహిళకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేంద్ర బిజెపి ప్రభుత్వం దే నని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి కావాలంటే ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటి సెల్ కో కన్వీనర్ వినీత్ కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు మద్దిలేటి పట్టణ ప్రధాన కార్యదర్శి మధు శేఖర్ బూత్ అధ్యక్షులు సంగమేశ్వరయ్య రామాంజనేయులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 15 ను సెలవు దినంగా ప్రకటించాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో శుక్రవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఎప్పటి నుండో కోరుతున్నా గత ప్రభుత్వం స్పందించ లేదు కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన పట్టించుకొని గిరిజనుల కోరిక నెరవేర్చా లని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాముడు నాయక్ ,బాలు నాయక్, చిన్ని కృష్ణ నాయక్ , దాసు, రాజునాయక్, సీతారాం నాయక్, బాష గోపి నాయక్ అడ్వకేట్ రాజేశ్ నాయక్, రమేష్ కళ్యాణ్ భాస్కర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలిన బడ్జెట్

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్



**పాలమూరు మేజర్‌న్యూస్:** బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిక డియాల మోహన్ అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పనులను పట్టణ ప్రాంతాల విస్తరణకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని, నిత్యవసర సరుకుల ధరల నియంత్రణకు ప్రత్యేక నిధుల కేటాయింపును విస్మరించారని పేర్కొన్నారు. శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టాన్ని పార్లమెంటులో తీసుకురావాలని,మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విస్తరింపజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షలు వెంకటాపురం హన్మంతు పాల్గొన్నారు.

## చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసి పరీక్షలు అంటే విద్యార్థుల్లో ఉండే భయం పోగొట్టాలని పరీక్షలో అన్ని ప్రశ్నలకు సమాధాన రాసి వారు ఉత్తీర్ణులయ్యేలా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లాలోని వసతి వసతి గృహ సంక్షేమ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బిసి వసతి గృహాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. చదువులో వెనుకబడి విద్యార్థులపై వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిక చేసిన వసతి గృహాలలో ట్యూటర్ల చేత ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. అంతకుముందు 75 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన కొత్తకోట వసతి గృహ సంక్షేమ అధికారి బి. విజయ, గోపాల్ పేట వసతి గృహంలో కామాటీగా పనిచేస్తున్న ఎం మాధవ కుమార్ ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. ఆంజనేయులు, బి జి. అమృత సాగర్, కే. మాధవి, బి. శివయ్య, పి. కుమారస్వామి, ఎస్. రమేష్ గౌడ్, ఎం. జీవిత, బి. విజయ,కే. కురుమూర్తి, టీ. నరేష్, ఎండి రఫీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ దారి కోసం ఆరు వరసల రహదారిని పరిశీలించిన తహసిల్దార్



**ఆయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం కేంద్రానికి దగ్గరగా నిర్మాణ పనులు కొనసాగుతున్న ఆరు వరుసల జాతీయ రహదారి వలన అయిజ పరిసర ప్రాంతాల్లోనీ పర్థిపూర్, తూంకుంట, గుడిదొడ్డి, ఉప్పల గ్రామాల ప్రజలు తమ ప్రయాణాలకు వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఇబ్బందిగా మారింది అని ఐజ మండల తశీల్దార్ షాహెద్ బేగం ను కలిసి విన్నవించారు. దీని విషయంలో తహాశీల్దార్ షాహెద్ బేగం ప్రజలు వ్యక్తం చేసిన ఆరు వరుసల జాతీయ రహదారి దగ్గరకు వెళ్లి అండర్ పాస్ రహదారి కోసం సాధ్యా సాద్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తనను సంప్రదించిన ఆయా గ్రామాల ప్రజల తో మాట్లాడుతూ ఆరు వరుసల జాతీయ రహదారి వలన రాకపోకలకు వ్యవసాయ పనులకు ఆటంకంగా ఉన్న విషయాన్ని పరిష్కరించడం కోసం తాము చేసిన పరిశీలన వివరాలను ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల, తూంకుంటా, పర్థిపురం, జడదొడ్డి గుడిదొడ్డి గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

## దక్షిణ భారత సైన్స్‌ఫేర్‌లో సత్తా చాటిన సాయి స్వాతిక్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫేర్)లో నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి కేకే రెడ్డి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి సాయి స్వాతిక్ రూపొందించిన బహుళార్థ సాధక వ్యవసాయ పరికరం ప్రాజెక్టు ద్వితీయ బహుమతితో సత్తా చాటాడని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. బెంగళూరుకు చెందిన విశ్వేశ్వరయ్య మ్యూజియం, ఏపీ విద్యాశాఖ సంయుక్తంగా విజయవాడలో గత నెల 28 నుంచి నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనలో నేల తేమ శాతాన్ని గుర్తించి అవసరమైన నీటి సరఫరాను చేను సంరక్షణ జీవశాస్త్ర ఎరువుల రవాణా తదితర పనులను సౌరశక్తి ద్వారా ఎలా వినియోగించవచ్చు అనే పరికరం ప్రాజెక్టుతో దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో పలువురి శాస్త్రవేత్తలను ఆకర్షించిందని ఆయన తెలిపారు. విజయవాడలో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా నుంచి సాయి స్వాతిక్ నిర్వహించిన ప్రాజెక్టు ఇందులో ప్రదర్శించారు. ప్రాజెక్టు రెండో బహుమతిగా విద్యార్థి విజేతగా ఎంపిక కావడం విశేషం. ప్రతిష్టాత్మక దక్షిణ భారత సైన్స్ ఫేర్‌లో జిల్లా నుంచి పాల్గొని రెండో బహుమతికి ఎంపిక కావడం ఆనందకరమని జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ గోవిందరాజులు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. విజేతలు, గైడ్ టీచర్, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులను అభినందించారు.

## సాయన్న స్ఫూర్తితో సమరం చేద్దాం : ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** బహుజన వీరుడు పండుగ సాయన్న స్ఫూర్తితో చట్టసభల్లో బిసి వాటా కోసం సమరం చేయాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరిగోన్ పల్లి గ్రామంలో బహుజన వీరుడు పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి చట్టసభల్లో బి.సి ల వాటా కోసం తలపెట్టిన మహా పాదయాత్రను విజయవంతం కోసం సన్నాహక యాత్రను ప్రారంభించి మాట్లాడారు. 18వ శతాబ్దంలో పీడిత ప్రజల విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసిన పండుగ సాయన్న స్ఫూర్తితో భారతదేశంలోని బి.సి లను ఐక్యం చేసి చట్టసభల్లో వాటా సాధిస్తామని అందుకోసం జరిగే పాదయాత్రలో సబ్బండ కులాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలపునిచ్చారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం మరికల్, రంగారెడ్డి జిల్లా కుందుర్గ్ మండల కేంద్రం, షాద్ నగర్, జె పి దర్గా గ్రామాల గుండా సాగిన సన్నాహక యాత్రలో మరికల్ సర్పంచ్ ఎస్ పాండురంగయ్య, ఎం.పి.టి.సి దగ్గుల సత్యకుమార్ తదితరులు స్వాగతం పలికి పాదయాత్రకు మద్దతు పలికారు. హిందూ బి.సి మహాసభ వ్యవస్థాపక అద్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు మాట్లాడుతూ చట్టసభల్లో నానాటికీ తగ్గిపోతున్న బి.సి ల వాటా వల్ల సకల సామాజిక రంగాల్లో బి.సి ల వాటా తగ్గిపోయి వారి ఉనికికే ప్రమాదమని అన్నారు. చట్టసభల్లో వాటా ద్వారానే బి.సి ల అభివృద్ధి సాధ్యమవుతుందని వాటా కోసం జరిగే పాదయాత్ర విజయవంతానికి ప్రగతిశీల శక్తులు మద్దతు ఇవ్వాలని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో జరిగిన అన్ని పోరాటాల్లో కీలకంగా పాల్గొన్న బి.సి లు వారి హక్కుల కోసం, వాటా కోసం జరిగే పోరులో లక్షలాదిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సలేంద్రం శివయ్య మాట్లాడుతూ బి.సి లల్లో ఐక్యత లేనందువల్లనే అణచివేతకు గురవుతున్నారని, మెజార్టీ ఓట్లు మనవైనప్పటికి రాజ్యంలో వాటా దక్కడం లేదని అన్నారు. ఐక్యతతో ఉద్యమాలు చేసి చట్టసభల్లో వాటా సాధించడం సాధిస్తే బి.సి ల జీవన స్థితిగతులు మెరుగుపడతాయని అన్నారు. చట్టసభల్లో వాటా సాధన కోసం జరిగే పోరాటంలో ముదిరాజ్ లు పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు. ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ ఛైర్మన్ వెలుగు వనిత, పటేల్ వనజక్క, నాయకులు చాపర్థి కుమార్ గాడ్గే, రమాదేవి, అరుణక్క, అశోక్ పోషం, చొప్పరి పురుషోత్తం ముదిరాజ్, చింతలగారి వెంకటస్వామి, కోడి తిరుపతి, కొంగర నరహరి, బత్తుల రామనర్సయ్య, శిద్దారెడ్డి పాల్గొన్నారు.

## పేరూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా తహసిల్దార్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పేరూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కాలపరిమితి ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చింది దీనిలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పేరూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా కౌకుంట్ల మండల తాసిల్దార్ ఎల్లయను ప్రత్యేక అధికారిగా నియమించారు.

## ఘనంగా ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవం




**పానగల్ (మేజర్ న్యూస్ ):–** మండల కేంద్రంలోని ఎంఎ ీ డీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో రఘురాములు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడ ీవో రఘురాములు ఏపీఓ కురుమయ్యలు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎంపీడీవో రఘురాములు మాట్లాడుతూ 2006 ఫిబ్రవరి 2న దేశవ్యాప్తంగా మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని తెలిపారు, నాటి నుంచి 18సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు, కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు



**పానగల్, మేజర్‌న్యూస్:** మండలం లోని 28 గ్రామపంచాయతీలకు నూతనంగా నియమితులైన ప్రత్యేక అధికారులు శుక్రవారం గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను చేపట్టారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో రఘురాములు చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. గ్రామ పంచాయతీలకు వెళ్లి బాధ్యతలను స్వీకరించారు, పంచాయతీల ప్రత్యేక అధికారులు రఘురాములు, అశోక్, లక్ష్మణ్ నాయక్, లక్ష్మి కుమార్, సాజిద్ రెహ్మాన్, వెంకటయ్య, విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ శ్యామ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం తమపై పెట్టిన అదనపు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తామని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ప్రజలు ప్రజా ప్రతినిధులు సహకరించాలని వారు కోరారు.

## చిరుత పులి దాడిలో పొట్టేలు మృతి

**లింగాల,మేజర్ న్యూస్ :** చిరుత పులి దాడి ఘటనలో మగ గొర్రె అయిన పొట్టేలు మృతి చెందిన సంఘటన లింగాల మండల పరిధిలోని పాత దారారం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. శుక్రవారం అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పాత దారారం గ్రామానికి చెందిన నిమ్మల మహేష్ నాలుగు రోజుల క్రితం గొర్రెలు మేపెందుకు గ్రామ సమీపం లోని అడవిలోకి వెళ్ళాడు. గురువారం గొర్రెల మందను పరిశీలించగా ఒక గొర్రె పొట్టేలు కనిపించలేదు. దాంతో అడవిలోకి వెళ్లి పరిశీలించగా పొట్టేలు మృతి చెంది కాళేభరం కనిపించింది. ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ శివాజీ సంఘటన స్థలానికి వెళ్లి పొట్టేలు కళేబరాన్ని పరిశీలించి దాడి చేసింది చిరుత పులిగా నిర్దారించారు. అటవీ పరిసర ప్రాంత ప్రజలు, రైతులు భయపడాల్సిన అవసరం లేదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులు సూచించారు. ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని బాధితుడు నిమ్మల మహేష్ కోరాడు.

## ఘనంగా ఉపాధి హామీ 18 వ ఆవిర్భావ దినోత్సవం : ఏపీవో సుదర్శన్ గౌడ్



**ఉప్పునుంతల, మేజర్ న్యూస్ :** ఘనంగా ఉపాధి హామీ 18 వఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పునూతల మండల పరిధిలోని పెద్ధాపూర్ గ్రామం లో ఉపాధి హామీ కూలీలతో కలిసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగిందని ఏపీవో సుదర్శన్ గౌడ్ అన్నారు అదేవిధంగా మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామం లో అత్యధికంగా 59 మంది కుటుంబాలు వంద రోజులు పూర్తి చేసిన ఉపాధి హామీక్షేత్ర సహాయకుడు ఉల్పర మశన్న కి శాలువా సత్కారం చేయడం జరిగింది అని వారన్నారు గ్రామాల్లో పేదల పాలిటి పెన్నిధి ఉపాధి హామీ అని అందరుకూడ ఇట్టి పనులకు వెళ్లి జీవనోపాధిని కల్పించుకొని ప్రతి ఒక్క కుటుంబం వంద రోజులు పూర్తి చేసుకోవాలని కోరినారు ఇట్టి కార్యక్రమం లో గౌడ్ ఈసి రవిరాజు టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతి పంచాయతీ సెక్రటరీ మహేష్ ఉపాధి హామీకూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు దుర్మరణ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి కి చెందిన ఉపాధ్యాయుడు వెంకట్రావు (45) రోడ్డు ప్రమాదంలో మృతి ఉన్చెందాడు. ఈయన కారులో హైదరాబాదు వెళుతుండగా తుక్కుగూడ వద్ద ఆయన కారును కంటైనర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో వెంకటరావు అక్కడికక్కడే మృతి చెందారు. కంటైనర్ డ్రైవర్ పరార్ లో ఉన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతిదేహాన్ని తుక్కుగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వికలాంగుల సంక్షేమం కోసం పనిచేస్తా

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - 29 మంది వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ పంపిణీ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** వికలాంగుల సంక్షేమం కోసం పనిచేస్తా అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో 29 మంది వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్‌ను అందించిన అనంతరం ఆయన మాట్లాడుతు మొత్తం మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని 29 మందిని గుర్తించి అలీంకో అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కృషి ఫలితంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇంకా మహబూబ్ నగర్ నియోజకవర్గం లో అనేక మందిని వికలాంగులు ట్రై సైకిల్ కావాలని కోరుతున్నారు. వాళ్ళందరికీ కూడా ఒక్కొక్కరికి ట్రై సైకిల్ ఇపిస్తామని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో వికలాంగుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం తీసుకుంటుందని, వికలాంగులు గౌరవం గా జీవించేందుకు వారి సమస్యలను పరిష్కరించేందుకు శాసనసభ్యులుగా నేను, తర్వాత మా టీము సభ్యులు, జిల్లా యంత్రాంగం అందరం కూడా వాళ్లపైన అశేషమైన మమకారంతోటి వాళ్ళ సమస్యలు తీర్చడానికి మేము సిద్దంగా ఉన్నాం అని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ పనిచేస్తున్న జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి వికలాంగులకు సేవ చేయాలి అని మంచిగా పని చేస్తున్నారు అని, రాబోయే రోజుల్లో ఇంకా సేవలు వికలాంగులకు ఇచ్చే కార్యక్రమంలో మేము అందరం ప్రణాళికలు సిద్ధం చేస్తాం అని ఆయన చెప్పారు. 29 ట్రై సైకిల్స్ ను అలీంకో అనే స్వచ్ఛంద సంస్థ వాళ్ళ కర్మాగారంలో మ్యానుఫ్యాక్చర్ చేసి ఈ వికలాంగులకు ఉచితం గా ఇస్తున్నారు అందుకు అలీంకో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇంకా ట్రై సైకిల్స్ కావాలన్నా కూడా మేము ఇస్తాము అని స్పందించిన అలీంకో స్వచ్ఛంద సంస్థ ను ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అరుంధతి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ జి.నాగరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**24 గంటలోనే హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే..** విద్యా యాత్రలో భాగంగా నిన్న మాడ్రన్ హైస్కూల్ లో జరిగిన కార్యక్రమానికి లాలయ్య అనే దివ్యాంగుడు వచ్చి, ఎమ్యెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి తన గోడు వినిపించి, తనకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను ఇప్పించాలని వేడుకొన్నాడు. తనకు 86% వైకల్యం ఉన్న సర్టిఫికెట్ ను ఎమ్మెల్యే కి అందించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంక్షేమ శాఖ అధికారి జ్యోతి తో మాట్లాడి లాలయ్య కు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను ఇవ్వాలని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లాలయ్య కు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను అందించడం జరిగింది.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కాల్యలయం లో జిల్లా లోనీ అన్నీ ప్రాథమిక అరోగ్య కేంద్రాల పర్యవేక్షణా అధికారులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయుటకు అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె.సుధాకర్ లాల్ మాట్లాడుతు.. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 12 వ తేదీన అల్బెండజోల్ మాత్రలను వేహించడం జరుగుతుందని ఆరోజు మిగిలిపోయిన వారికి మాప్అప్ డే ఫిబ్రవరి 19 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని సూచించారు. భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు కడుకోవాలి. కూరగాయాలను శుభ్రమైన నీటితో కడగాలి. ఆహార పదార్థాలపై ఎల్లప్పుడు మూతలు కప్పి ఉంచేల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్, ఎన్.సి.డి. ప్రోగ్రామ్ అధికారి డా.కృష్ణ మోహన్, డి.పి. ఓ. రెనాయ్య, డా. ప్రవలిక, ప్రామిల , విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలి

### - ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్ మాదిగ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ను మాదిగలకు కేటాయించాలని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్ మాదిగ కోరారు శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని బాబు జగ్జీవన్ రాం భవన్ లో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా జనాభా కలిగిన మాదిగలకె సిటు ఇవ్వాలని డిమాండు చేశారు కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా మాదిగ అభ్యర్థులే విజయం సాధించారు కావున త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించాలని మాదిగల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలి డిమాండ్ చేశారు. చట్టసభల్లో మాదిగలకు ప్రాతినిధ్యం తగ్గేలా కాంగ్రెస్ కుట్రాచేస్తుంది. ఈ కుట్రలో మల్లు భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి, ఢిల్లీలో కొప్పుల రాజు అలాగే మల్లికార్జున్ ఖర్గే లు పాల్పడుతున్నారు. అందుకు సాక్ష్యంగా వర్ధన్నపేట చొప్పదండి చెన్నూరు సత్తుపల్లి స్థానాలలో మాదిగలకు కాంగ్రెస్ చేసిన అన్యాయంతో పాటు నిన్న ఎమ్మెల్సీ ఎంపికలో జరిగిన మోసంతో అది రుజువైంది తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల సంఖ్య చట్టసభలలో తగ్గించడానికి కుట్రలు జరిగాయి, జరుగుతున్నాయి. మాదిగల జనాభా అత్యధికంగా ఉన్న స్థానాలైన సత్తుపల్లి , వర్ధన్నపేట, చొప్పదండి, చెన్నూరు నియోజకవర్గాల్లో సీట్లను మాలలకు కేటాయించి మాదిగలకు అన్యాయం చేశారు. కడియం శ్రీహరి స్థానంలో ఖాళీ అయిన స్థానం మాదిగలకు ఇవ్వకుండా ఇతరులకు ఇచ్చారు. శాసనమండలిలో 40 మంది సభ్యులు ఉంటే మాదిగలు ఒక్కరు కూడా లేరు. శాసన మండలిలో 2 స్థానాలు ఖాళీ అయితే ఓసి లది, ఓసిలకు ఇచ్చి , ఎస్సీలది మాత్రం మాదిగలకు ఇవ్వకుండా అన్యాయం చేశారు. ఇంత అన్యాయం చేస్తుంటే మాదిగలు కాంగ్రెస్ ను ఎలా నమ్ముతారు అన్నారు కావున నాగర్ కర్నూలు పార్లమెంట్ లో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం లేని యెడల వేరే వ్యక్తులకు ఇస్తే ఓడగొడుతాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు ఏడెల్లి ఆంజనేయులు, గుడ్డటి ప్రవీణ్, చంటి, రాజు, మల్లేష్, అనిల్ .అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాయడంలో నైపుణ్యం సాధించాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : విద్యార్థులు రాయడంలో నైపుణ్యం పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం కొత్తకోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధమవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చదవడంతో పాటు రాయడంలో నైపుణ్యం సాధించాలని సూచించారు. పాఠశాలకు నిత్యం రావాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా, పదో తరగతి విద్యార్థుల రివిజన్ టెస్టుల మార్కులను పరిశీలన చేశారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచిగా రాసి చక్కని ప్రతిభ కనబర్చాలని సూచించారు. బాగా చదివి వాటిని గుర్తుపెట్టుకుని పరీక్షల్లో ఉన్నతంగా రాణించాలని విషెస్ చెప్పారు. ఐదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని ఆరా తీశారు. మెనూ సక్రమంగా పాటిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య ముద్దు బిడ్డ దన్ పాల్ సూర్యనారాయణ గుప్తకు ఘన సన్మానం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గా గెలిచిన ఆర్యవైశ్య ముద్దు బిడ్డ దన్ పాల్ సూర్యనారాయణ గుప్త ను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యులు ఎదగాలని వారు కోరారు. భారతదేశంలో ఆర్యవైశ్యులు దాదాపు నూరు పైచిలుకు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా ఉన్నారని, ఆయా రాష్ట్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశ హోమ్ మినిస్టర్ అమీత్ షా మన కులానికి చెందినవారని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రోశయ్య కూడా మన ఆర్యవైశ్యుడు అని, విడిపోయిన ఆంధ్ర రాష్ట్రంలో నాలుగు సార్లు టీజీ వెంకటేష్ ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గొనురు యాదగిరి, జిల్లా కోశాధికారి యెలిశెట్టి విజయ్ కుమార్, బీజేపీ వనపర్తి అధ్యకులు బచ్చు రాము, యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్, కల్వ భూపేష్,చిత్తనురు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## పాలకవర్గం సభ్యులకు వీడ్కోలు సన్మానం



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ రాధిక వెంకటరెడ్డి ఉపసర్పంచ్ పద్మ మల్లయ్య వార్డు సభ్యులను మండల ఎంపీపీ సుదర్శన్ స్థానిక నాయకులతో కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పాటుపడేలా సహకరించిన ప్రజలకు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సర్పంచ్ పదవి కాలంలో అన్ని రకాల సహాయ సహకరించిన స్థానిక ఎంపిటిసి గౌస్ అంగన్వాడి టీచర్లకు ఆశా వర్కర్లకు మహిళా సంఘాలకు పారిశుధ్య కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజు నాయక్ ఎంపీడీవో సాయి లక్ష్మి అనురాధ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి సాయన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో కార్యాలయాన్ని సందర్శించిన బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్



**ఐజ మేజర్ న్యూస్ :** సాధారణ తనిఖీల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అభయ్ కుమార్ శుక్రవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని(సింగిల్ విండో) సందర్శించారు.సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సూపర్ మార్కెట్, క్రిమిసంహారక మందుల దుకాణం, ఫర్టిలైజర్ గోదాములను సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి ఏజీఎం కి చూపించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం లో 37 లక్షల ఆదాయాన్ని సాధించగా 2022-23 అధిక సంవత్సరంలో అంతకుమించి 53 లక్షల ఆదాయాన్ని పొందడం ఆనంద దాయకమన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ప్ర ప్రథమముగా ఈ ఆర్థిక సంవత్సరంలో అయిజ సహకార సంఘం ఆధ్వర్యంలో సింగిల్ విండో సూపర్ మార్కెట్ అయిజ పట్టణంలో నెలకొల్పారన్నారు. ఈ సూపర్‌మార్కెట్‌కు నాబార్డ్, టియస్ సిఏబి, డిసిసిబిల నుంచి ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన వివరిం చారు. సూపర్ మార్కెట్ నెలకొల్పిన 3 నెలల లోపే రోజూ 50 వేల గిరాకీ కావడం దీని ఎదుగుదలను సూచిస్తుందని ఆయన అన్నారు. గతంలో ఈ సహకార సంఘం అభివృద్ధి సూచిక కింద నుంచి పదో స్థానంలో ఉండగా ప్రస్తుతం ఏ గ్రేడ్ సాధించి జిల్లాలో అభివృద్ధి చెందిన సహకార సంఘాల సరసన అయిజ పిఏసిఎస్ కూడా చేరడం అభినందనీయమన్నారు. డిసిసిబి గద్వాల బ్రాంచ్ సూపర్వైజర్ రవికుమార్, సింగిల్ విండో కార్యదర్శి మల్లేష్, ఎల్ టి లోన్ ఇంచార్జ్ జీవన్, కంప్యూటర్ ఆపరేటర్ భక్త ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న సిఓఈ అర్హత పరీక్ష : ప్రిన్సిపాల్ టి ఆరోగ్యం



**అచ్చంపేటఅర్బన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలలో సిఓఈ 2024 - 25 సంవత్సరం ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 4న అర్హత పరీక్ష నిర్వహించన్నట్లు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ టి ఆరోగ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్పేట్ బుద్ధారం గండి ఆదివారం నాడు బుద్ధారం గండి గురుకులంలో నిర్వహించే ఈ అర్హత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. బుద్ధారం గండి కేంద్రంలో 369 మంది విద్యార్థులు అర్హత పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఆన్ లైన్ లో హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షకు వచ్చే సమయంలో విద్యార్థులు రైటింగ్ ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఆధార్ కార్డు, హాల్ టికెట్, వాటర్ బాటిల్ వెంబడి తెచ్చుకోవాలని వారు సూచించారు.

## గాంవ్ ఛలో ఘర్ ఛలోని విజయవంతం చేయండి

**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బిజెపి అధ్యక్షులు శేఖర్ అధ్వర్యంలో మండల బిజెపి కార్యాలయంలో గాంవ్ ఛలో ఘర్ ఛలో పై అవగాన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అసెంబ్లీ కన్వీనర్ మెడికల్ తిరుమల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్యకర్తలను ప్రవాసి కార్యకర్తల ను గ్రామాల వారిగా నియమించడం జరిగింది. జాతీయ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి ఊరు ఇల్లు ఇల్లు తిరిగి మోడి పాలన గురించి చేస్తున్న అభివృద్ధి గురించి పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందిన లబ్ధిదారులను కలిసి వారి అనుభూతిని తెలుసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ఆంజనేయులు ఓ బి సి ఉపాధ్యక్షులు జగదీష్ కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు నార్సన్ గౌడ అన్వేష్ శ్రీనివాస్ రవి వినోద్ సురేష్ భీమన్న నాగరాజు నరేష్ ఆర్ఎంపీ తిరుమలేశ్ రవి బజారి పాల్గొన్నారు

## పద్మశ్రీ అవార్డు గ్రహీతను సన్మానించిన ఎమ్మెల్యే తనయుడు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డులు ప్రకటించగా తెలంగాణకు చెందిన బుర్రవీణ కళాకారుడు హెూలియ దాసరి శ్రీ నారా కొండప్పుకు పద్మశ్రీ అవార్డు వరించింది. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనం లో హోలియా దాసరి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ హాజరయ్యారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత నారా కోండప్పను శాలువా కప్పి పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళలను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తరపున అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, జగదీశ్వర్ రెడ్డి, వేణు, ప్రవీణ్ నాయకులు కార్యకర్తలు, హెూలియ దాసరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ సెంటర్‌లో ఘనంగా స్వాగత వేడుకలు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక నది అగ్రహారం వద్ద ఉన్న పీజీ సెంటర్ గద్వాల లో నూతన జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆహ్వానం పలికి స్వాగత వేడుకలు నిర్వహించారు. పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ తర్వాత సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో అలరించారు. కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రిన్సిపాల్ తెలుపుతూ జూనియర్స్, సీనియర్స్ సఖ్యతను పాటించి క్రమశిక్షణ, సంస్కారంతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, చదువుకున్న కళాశాలకు పేరుప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బండరపల్లి అరవింద్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా. గోపినాథ్ రాథోడ్, గణేష్, డా.మహేందర్, అభిజ్ఞ, గట్టయ్య ,రవి కుమార్, రఫీ, శ్రీ వైష్ణవ్, ప్రేమ్, నవీన్ గౌడ్, లక్ష్మణచారి, లక్ష్మయ్య, ఆంజనేయులు తదితర అధ్యాపకులు, విద్యార్థులు , అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా ఎంఎస్ నవీద్ భాధ్యతల స్వీకరణ

**కృష్ణ మేజర్ న్యూస్ :** కృష్ణ మండల నూతన ఎస్సైగా ఎంఎస్ నవీద్ శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ విజయ్ భాస్కర్ బదిలీ పై మహబూబ్నగర్ వీఆర్ కు వెళ్ళారు. మహబూబ్నగర్ 1టౌన్ పిఎస్ నుండి బదిలీ పై కృష్ణ ఎస్ఐగా నవీద్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను మర్యాద పూర్వకంగా ఎస్ఐ నవీద్ కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు భద్రత , భరోసా కల్పించి కర్ణాటక సరిహద్దు లో ఉండటం వలన నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతన ఎస్ఐ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ, సమస్యలు పరిష్కరిస్తూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానన్నారు. అలాగే ప్రజలందరు సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## శాంతి భద్రతల పర్యవేక్షణకు చర్యలు - ఎస్పీ

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా లో శాంతి భద్రతల పర్యవేక్షణకు, ప్రాపర్టి నేరాల చేదనకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ రితి రాజ్ తెలిపారు. భద్రతా నిఘా కోసం గతం లో జిల్లా కేంద్రంలోనీ 170 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందని అందులో ఇతరత్రా కారణాల వల్ల పని చెయ్యని 102 సీసీ కెమెరాలను ప్రత్యేక బృందం ను రప్పించి తిరిగి పునరుద్ధరించడం జరిగిందని ఎస్పీ అన్నారు. జిల్లా కేంద్రం తో పాటు జిల్లా వ్యాప్తంగా 547 సీసీ కెమెరాలు పని చేస్తున్నాయని ఈ సీసీ కెమేరాలు అన్ని కూడ కమా%శీ%డ్ కంట్రోల్ రూం కు అనుసంధానం చేసి లా అండ్ ఆర్డర్ ను పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రాపర్టీ సంబంధిత నేరాల కేసులను చేదించుటకు ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్పీ తెలిపారు. అలాగే "నేను సైతం" కార్యక్రమం ద్వారా ప్రజలు స్వచందంగా ముందుకు తమ కాలనీల లో, అపార్ట్మెంట్ లలో, మాల్స్ లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ కోరారు. నేను సైతం కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలు కూడ ప్రజల విన్నపం మేరకు పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయటం జరుగుతుంది అని తెలిపారు.

## విరమణ పదవులకే.. సేవకు కాదు - ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి



**తిమ్మాజిపేట మేజర్ న్యూస్ :** ప్రజాసేనలో ఉండే ప్రజా ప్రతినిధులకు ం౦ా జ క ోయ ం నాయకులకు పదవి విరమణ అనేది తాత్కాలిక విరామం మాత్రమేనని ప్రజాసేన నిరంతరం ఉండాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో పదవి కాలం ముగిసిన సర్పంచులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ పదవి ఉన్న లేకున్నా ప్రజాసేన చేయాలన్నారు. పదవులు అనేవి అలంకరణ మాత్రమే అని అన్నారు. ప్రజాసేవలో పదవులు వస్తూ ఉంటాయి పోతుంటాయని ఎవరుకూడా నిరాశ చెందవద్దని అన్నారు. గతంలో గ్రామ అభివృద్ధికి సర్పంచులు ఎలా అయితే కృషిచేశారో అదే తరహాలో రాబోయే రోజుల్లో పదవులుఉన్న లేకపోయినా గ్రామల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లీలావతి మాజీ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పుట్టపల్లిలో యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలోని పుట్టపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంకు ఎన్నుకొనుటకు పుట్ట పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శివాలయం దగ్గర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశమై, పుట్టపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శేరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొండన్న, ప్రధాన కార్యదర్శిగా రాజగిరి మురళీధర్, సలహాదారులుగా కొత్త శేఖర్ రెడ్డి, తుమ్మల హనుమంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు దుబాయ్ కృష్ణయ్య, సర్వేశ్వర్ రెడ్డి, బోయ పెంటన్న, బీసన్న ,పుట్ట శేఖర్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పుట్ట నాగరాజు, ఉపాధ్యక్షులుగా కత్తేపల్లి కథలు, కార్యదర్శి బోయ రాఘవేందర్,పుట్టపల్లి బీసీ సెల్ అధ్యక్షులుగా ఎం కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా బోయ రాములు, కార్యదర్శిగా పుట్ట కృష్ణయ్య, గార్లను గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

## నూతన సీఐని సన్మానించిన పూరి సురేష్ శెట్టి

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి నూతన పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నాగభూషణరావు ను శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఆధ్వర్యంలో మారం గోవిందు,ప్రవీణ్,కళ్యాణ్, విజయ్, సాయికృష్ణ, మనీ, విక్రమ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ నాగభూషణరావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమాజసేవ అలవర్చుకోవాలని, గత ఎన్నో ఏళ్లుగా సమాజ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన పూరి సురేష్ శెట్టి అందరికీ ఆదర్శప్రాయుడని అభినందించారు. ఆర్యవైశ్యులు అందరూ ఐక్యంగా ఉంటూ ఎలాంటి గొడవలకు తావు ఇవ్వకుండా చట్ట పరిధిలో వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు.

## పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవకై పనిచేస్తా

### -సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా ప్రేమ్ కుమార్

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబుపేట మండలం కిషన్ గూడ గ్రామ పంచాయితీ 6వ వార్డ్ సభ్యునిగా నా పదవి కాలం నేటితో ముగిసింది.నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న మా గ్రామ ప్రజలకు నేను రుణపడి ఉంటాను.ప్రజలు అవకాశం ఇచ్చిన 5 సంవత్సరాలలో రాజకీయం ఏంటో చదివాను.రాజకీయ నాయకుడిగా ఎలా ఎదగాలో తెలుసుకున్నాను.రాజకీయ పదవిలో ఉంటు, అపోజిషన్ పార్టీలో వచ్చే ఇబ్బందులను తట్టుకున్నాను .ప్రజలకు మంచి చేద్దామని అడుగులు వేస్తుంటే పోలీస్ స్టేషన్ లో కేసులు,పై అధికారుల,నాయకుల నుండి వచ్చే బెదిరింపులను తట్టుకున్నాను.మా గ్రామ ప్రజల ఇచ్చిన వార్డ్ మెంబర్ అనే పదవితో,మా జాతి సంఘం ఇచ్చిన సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు అనే పదవితో మరియు పార్టీ ఇచ్చిన మండల ఉపాధ్యక్షులు అనే పదవులతో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి లలో నాయకులతో,అధికారులతో పరిచయాలు చేసుకుంటూ, గౌరవాన్ని తీసుకున్నాను.పదవిలో వచ్చే భాధలను మింగుతూ... ప్రజల ముందు చిరునవ్వుతో సంతోషముగా ఉండటం నేర్చుకున్నాను. ప్రజలలో రాజకీయం అనే రంగుతో ప్రజలు మారే రకాలను తెల్సుకున్నాను అని అన్నారు.అన్ని అనుభవిస్తూ ప్రజలు ఇచ్చిన 5 సంవత్సరాల బాధ్యతను విజయవంతంగా పూర్తి చేస్తూ,5 సంవత్సరాల రాజకీయా అనుభవాన్ని పొందానని అలాగే నేను ఎన్నిక కావడానికి సహకరించిన,పదవిలో ఉన్నప్పుడు ప్రత్యక్షముగా, పరోక్షముగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యావాదాలు తెలిపారు.

## విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలి : విద్యుత్ ఏఈ అమర్



**ఉప్పునుంతల, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఎలక్ట్రికల్ మీటర్ సర్వీసెస్‌కు మీ ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాల్సిందిగా శుక్రవారం ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ అమర్ మాట్లాడుతూ మీ ఫోన్ నెంబర్ను లింకు చేసుకోవడం వలన మీ యొక్క ఎలక్ట్రికల్ బిల్లు ఎప్పటికప్పుడు మెసేజ్ ద్వారా వస్తుంది ఎప్పుడైనా ఎలక్ట్రికల్ ప్రాబ్లం వచ్చిన పవర్ కట్ అయితే మీకు ముందుగానే ఈ టైం నుండి ఈ టైం వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని మెసేజ్ రూపంలో మీ మొబైల్ కు వస్తుంది అదేవిధంగా మీరు విద్యుత్ బిల్లు చెల్లించిన మెసేజ్ కూడా వస్తుంది ఈ అవకాశాన్ని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు మీ మీటర్ సర్వీస్కు మీ ఫోన్ నెంబర్ లింక్ కు లేదో ఆ మీటర్ సర్వీస్కు మీ ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాల్సిందిగా వారు కోరారు మా మీటర్ రీడర్ మీ ఇంటికి దగ్గరికి వచ్చినప్పుడు మీ పేరు మీ ఎలక్ట్రికల్ సర్వీస్ మరియు మీ ఫోన్ నెంబరు వివరాలు తెలియజేసి లింకు చేసుకోవాల్సిందిగా వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి - పేట మాజీ ఎమ్మెల్యే యస్.రాజేందర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రం సమీపం లోని సింగారం క్రాస్ రోడ్ లో గల భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో ఈ నెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే నారాయణ పేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా "తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదన చారీ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, మాజీ ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జెడ్పీ వైస్ చైర్మన్, జడ్పీటిసి లు, ఎంపిపి లు, ఎంపిటిసి లు, డిసిసిబి చైర్మన్లు, మాజీ చైర్మన్లు, డిసిఎంఎస్ చైర్మన్లు, మాజీ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్లు మాజీ చైర్మన్‌లు, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, మండల పార్టీ కార్యవర్గ వర్గం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల కార్యవర్గాలు, రైతుబంధు అధ్యక్షులు, సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, మాజీ సర్పంచ్లు, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీచైర్మన్‌లు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి దరఖాస్తు చేసుకున్న సీనియర్ నేత సంజీవ్ ముదిరాజ్



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేయడానికి సీని యర్ కాంగ్రెస్ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, గత 30 ఏళ్ల నుంచి ఒక సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలో 9 లక్షల మంది బీసీలు ఉన్నారని, వీరిలో 4.50 లక్షలమంది ముదిరాజులు ఉన్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు టికెట్ల కేటాయింపులో తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్న సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల ఆలోచనల మేరకు మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

## పట్టణ టీఎస్‌యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక




**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్ష కార్యద ర్శులుగా హేమంత్ కుమార్ కె శంకర్లు ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ఆ సంఘం మహబూబ్నగర్ పట్టణ మహాసభల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఉపాధ్యక్షులు ఉమాదేవి ఆధ్వర్యంలో వీరిని ఎన్నుకున్నారు. బోయపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న హేమంత్ కుమార్, గొల్ల బండ తండాలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కె శంకర్‌లతో పాటు కోశాధికారిగా మహిళ ఉపాధ్యాయురాలు రేవతి, శ్రీనివాసులను ఎన్నుకున్నట్టు వారు తెలిపారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో వెంకటేశ్వర కన్వెన్షన్ హాల్లో మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సన్నాహక సమావేశానికి హాజరైన మహబూబ్ నగర్ యం.పి మన్నే శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ గిడ్డంగుల శాఖ చైర్మన్ రజిని సాయిచంద్ చిట్టెం సుచరిత రాంమోహన్ రెడ్డి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయించే ఎంపీ అభ్యర్థి ఎవరినైనా సరే ఆ అభ్యర్థిని అందరం కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముఖ్య అతిథి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. యం.పి మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రం లో ప్రతి ఇంటికి చేరాయి అని.దేశంలోనే తెలంగాణను నెంబర్ రాష్ట్రంగా కెసిఆర్ తీర్చిదిద్దారు అని ఇప్పుడున్న కాంగ్రెస్ రెండు నెలల గడచిన ఒక పథకం ప్రవేశపెట్టలేదని అన్నారు. ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ తెచ్చామని శ్రీనివాస్ గౌడ్ మహబూబ్ నగర్ కు ఐటీ రంగాన్ని తెచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు చదువే కీలకం - జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జీవితంలో ఏదైనా లక్ష్యాలను సాధించాలంటే చదువే కీలకమని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జిల్లాలోని బాలభవన్ లో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ప్రేరణ మార్గ నిర్దేశక తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక వెనకబాటు తనం చదువుకోవడానికి అడ్డు కాదని, చదువును యజ్ఞంలా భావించి చదవాలన్నారు. సంక్షేమ శాఖల వసతి గృహాల్లోని 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ మార్గ నిర్దేశక తరగతుల గురించి ఆయన వివరించారు. విద్యార్థులకు చదువు అనేది వారి మానసిక ఎదుగుదలకు తోడ్పాటును అందిస్తుందని అన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులకు చదవాలనే పట్టుదల ఉండాలని అన్నారు. రెండు నెలలలో జరగబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 10/10 ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బెడ్ షీట్స్, స్కూల్ బ్యాగులు, ఆల్ ఇన్ వన్ గైడ్స్, వాటర్ బాటిల్స్, బకెట్, మగ్గు, టవల్, స్వెటర్ లతో పాటు ప్లేట్, గ్లాస్, షూస్, నాలుగు జతల యూనిఫామ్స్, స్పోర్ట్స్ కిట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ,బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని శ్వేత ప్రియదర్శిని, మహబూబ్ నగర్ సైకియాట్రిస్టు లక్ష్మన్న, సరోజ, వార్డెన్లు ప్రమీల, సుజాత, సుధీర్, శేఖర్, జయరాం సంబంధిత అధికారులు, హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గర్భిణీని పరామర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్త హీనతతో బాధపడుతు చికిత్స పొందుతున్న చెంచు గర్భిణి మహిళ బయ్యమ్మను నేడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ ఆదేశాల మేరకు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్ పరామర్శించి అక్కడి వైద్యులతో బయ్యమ్మ అరోగ్య పరిస్థితిని సమీక్షించారు. ఈ సంద్బంగా ఆయన గర్భిణీ బయ్యమ్మ మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ రక్తం తక్కువగా ఉన్నందున రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ వారి సహకారంతో రెండు యూనిట్ల పాకెట్ సెల్ రక్తాన్ని ఎక్కించడం జరిగిందని, రక్తం తక్కువగా ఉండటం వల్ల తల్లి ఆరోగ్యంతో పాటు పుట్టబోయే పిల్లలపై ప్రభావం ఉంటుందని అరోగ్య వంతమైన పిల్లలకోసం రక్త హీనత లేకుండా వైద్యుల సూచనల మేరకు అవసరమైన మాత్రలను వేసుకోవాలని సూచించారు. ఈ సంద్భంగా చెంచు గర్భిణీ మహిళ బయ్యమ్మ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది, ఆయన వెంట నిరంజన్, కుమార్ ఉన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల కు చెందిన బాధితులను శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన కుక్కన్న , పెద్దమందడి మండలం మణిగిళ్ల గ్రామానికి చెందిన నాగమ్మ, వనపర్తి మండలం క్రిష్ణగిరి కి చెందిన బాలరాజు, రోడ్డు ప్రమాదంలో కాళ్లు విరిగిపోయిన పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బాలుడు గౌతమ్ లను ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని మనోధైర్యమిచ్చారు. అదేవిధంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గణపురం మండలం మేడిబాయ్ తాండాకు చెందిన బద్యాను ఎమ్మెల్యే పరామర్శించారు. గతంలోనే నాలుగు లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే మరో నాలుగు లక్షలకు ఎల్ఓసి అందజేయాల్సిందిగా వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించే ఎల్‌ఓసీలను అందించి మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులను కోరారు. ఎమ్మెల్యే వెంట ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి ,ఆయా బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్‌కే బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ మాట్లాడుతూ కళాశాలలోని మొదటి ద్వితీయ సంవత్సరంకు సంబంధించి 76మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా ఇవ్వటం జరిగిందని తెలిపారు, విద్యార్థులు పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, కళాశాల సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, హెల్త్ అసిస్టెంట్స్ రాంచందర్, సతీష్, నాగేశ్వరి, ఆర్ బి ఎస్ కే సిబ్బంది స్వప్న, ఉమ, స్థానిక ఆశా కార్యకర్తలు రేణుక,కవిత తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903